తేది : 13-02-2022

**గౌరవనీయులు శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి**

కేంద్ర ఆర్థిక, కార్పోరేట్ వ్యవహారాల శాఖా మంత్రివర్యులు.

**విషయం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన, కరువు జిల్లాగా ఉన్న ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి ఆదుకొనుట - మా జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను సవివరంగా విన్నవించుకునేందుకు మా జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులకు తగు సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.**

★★★

**అమ్మా!**

ప్రకాశం జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా... **వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా 1970 ఫిబ్రవరి 2న ఒంగోలు కేంద్రంగా ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు.** అత్యంత కరువు, వెనుకబడిన ప్రాంతాలైన గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో ప్రకాశం జిల్లా రూపుదిద్దుకుంది. 56 మండలాలు, 12 నియోజకవర్గాలు, 17 వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో 40 లక్షల జనాభాతో అతిపెద్ద జిల్లాగా ప్రకాశం ఉంది. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యంత కరువు పీడిత జిల్లాగా ప్రకాశం జిల్లా ఉంది.**

**దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదవుతున్న - 50 జిల్లాల్లో ప్రకాశం జిల్లా కూడా ఉంది. ప్రకాశం జిల్లా అనేది నైరుతి, ఈశాన్య ఋతుపవనాల ప్రభావిత ప్రాంతంలో ఉండటం వలన రెండు ఋతుపవనాల్లో అకాల వర్షాలు కురవడం వలన కురిసిన కొద్దిపాటి వర్షం కూడా వ్యవసాయానికి ఏమాత్రం ఉపయుక్తకరంగా ఉండటం లేదు. దీనివలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు.** సరైన వర్షాలు లేక, సాగు, తాగు నీటి వనరులు, అభివృద్ధికి నోచుకోక పంట భూములు బీడు భూములుగా మారాయి. **సరైన రహదారి సౌకర్యం లేక, పరిశ్రమలు రాక, జిల్లా నుంచి ప్రజలు వలస బాట పట్టారు. మూడేళ్ళుగా వరుస కరువు వెంటాడుతున్నా ప్రకాశం జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం కలగలేదు. రైతులు పంటలను పూర్తిగా కోల్పోయారు.**

ప్రకాశం జిల్లాలో బలమైన ఆర్థికాభివృద్ధి కేంద్రాలు లేక పోవడం, అతి తక్కువ మౌళిక సదుపాయాలు కలిగి ఉండడం, సాగునీటి సదుపాయం పూర్తిగా ఎగువప్రాంతాల మీద ఆధారపడి ఉండటం ప్రకాశం జిల్లా వెనకబాటుకు కారణాలుగా ఉన్నవి.

**ప్రకాశం జిల్లా తలసరి ఆదాయంలో అన్ని జిల్లాల కంటే అతి తక్కువగా ఉండటంతో తీవ్ర వెనకబాటుకు గురైంది. దీంతో ఇప్పటి వరకు జిల్లా అభివృద్ధికి అడుగులు పడలేదు.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజిని పరిగణలోకి తీసుకుని ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించింది. కానీ ప్రకాశం జిల్లా ఆ జాబితా లేదు. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెనకబడిన జిల్లాలకు వచ్చే సదుపాయాలను కల్పించింది. **కీలక ప్రాజెక్టులైన రామాయపట్నం పోర్టు, కాగిత పరిశ్రమ, ఆక్వా పరిశ్రమ అభివృద్ధి, చేనేత కార్మికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది. ఏషియన్ పేపర్ మిల్లు, నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టింది. అయితే తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడేళ్ళుగా ఒక్క**

**రూపాయి విడుదల చేయలేదు.** ఒక్క పరిశ్రమ కూడా జిల్లాకు తీసుకరాలేదు. ఉన్న పరిశ్రమలు కూడా వెనక్కి వెళ్ళాయి. దీంతో ప్రకాశం జిల్లాలో చీకట్లు కమ్ముకున్నాయి. **పశ్చిమ ప్రకాశానికి వరప్రదాయని అయిన వెలిగొండ ప్రాజెక్టు పనులు కూడా గత 2 సంవత్సరాలుగా నత్తనడక నడుస్తున్నాయి. జిల్లా వెనుకబాటును దృష్టిలో ఉంచుకుని మా జిల్లాకు చేయూత అందిస్తారని** ప్రజలందరి తరుపున కోరుతున్నాము.

**వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కింద ఉపాధి హామీ పథకానికి దేశ వ్యాప్తంగా 200 జిల్లాలకు రూ. 73 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. అందులో ప్రకాశం జిల్లా లేదు. వెనకబాటే ప్రామాణికం అనుకుంటే ఏజెన్సీ ప్రాంతాల కంటే ప్రకాశం జిల్లాలో అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ప్రకాశం జిల్లా వెనుకబాటుతనాన్ని గుర్తించి మిగతా జిల్లాల మాదిరిగా అసమానతలు అధిగమించి సమగ్ర అభివృద్ధి సాధించేందుకు మీరు ఆశించిన జాతీయ వృద్ధి వేగాన్ని అందుకునేందుకు గాను ప్రతి ఏడాది కనీసం 100 కోట్లు చొప్పున 3 సంవత్సరాలకు 300 కోట్లు వార్షిక అభివృద్ధి గ్రాంటును కేంద్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు జనాభా ప్రాతి పదికన అందించాలని పారిశ్రామిక అభివృద్ధి కొరకు మరిన్ని ప్రోత్సాహకాలు అందించాలని కోరుతున్నాము.**

ప్రకాశం జిల్లా ప్రజలు మీ నుంచి సానుకూల స్పందన కోసం ఎదురు చూస్తునందువల్ల తక్షణం సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తూ, జిల్లా కరువు పరిస్థితులను సవివరంగా విన్నవించేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాము.

**ధన్యవాదములతో....**

**(గొట్టి పాటి రవికుమార్)**
శాసన సభ్యులు,
అద్దంకి నియోజకవర్గం

**(డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి)**
శాసన సభ్యులు,
కొండపి నియోజకవర్గం

**(ఏలూరి సాంబశివరావు)**
శాసన సభ్యులు,
పర్చూరు నియోజకవర్గం

మరియు **ఇతర ప్రజాప్రతినిధులు**

**నూకసాని బాలాజి**
మాజీ జడ్.పి. ఛైర్ పర్సన్,
ప్రకాశం జిల్లా

**కందుల నారాయణరెడ్డి**
మాజీ శాసనభ్యులు, మార్కాపురం
నియోజకవర్గం

**ముత్తముల అశోక్ రెడ్డి**
మాజీ శాసనభ్యులు,
గిద్దలూరు నియోజకవర్గం

**డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి**
మాజీ శాసనభ్యులు,
కనిగిరి నియోజకవర్గం

**దామచర్ల జనార్ధన్**
మాజీ శాసనభ్యులు,
ఒంగోలు నియోజకవర్గం

**పోతుల రామారావు**
మాజీ శాసనభ్యులు,
కందుకూరు నియోజకవర్గం

**బి.ఎన్. విజయ్ కుమార్**
మాజీ శాసనభ్యులు,
సంతనూతలపాడు నియోజకవర్గం

**డా. దివి శివరామ్**
మాజీ శాసనభ్యులు,
కందుకూరు నియోజకవర్గం

**గూడూరి ఎరిక్సన్ బాబు**
ఇన్‌ఛార్జ్ – తెలుగుదేశం పార్టీ,
యర్రగొండపాలెం

**దామచర్ల సత్యనారాయణ**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్
సెక్రటరీ

మరియు **ప్రకాశం జిల్లా ప్రజలు**